| సం. | పుట | విషయములు. |
|---|---|---|
| 22 | 50 | వ్యాసాదు లాకసంబుననుండి భీమమండలంబుఁ గనుఁగొనుట. ... |
| 23 | 52 | వ్యాసాదులు దక్షారామంబుఁ బ్రవేశించుట. ... ... |
| 24 | 57 | ఇంద్రుఁడు దేవతలకు శివలింగమాహాత్మ్యంబుఁ జెప్పుట. ... |
| 25 | 59 | బ్రహ్మాదులు భీమేశ్వరు వర్ణించుట. ... ... ... |
| 26 | 63 | అగస్త్యుఁడు వ్యాసునకుఁ బంచతీర్థంబుల వివరించుట. ... |
| 27 | 64 | అగస్త్యవ్యాసాదులు భీమేశ్వరాలయంబుఁ బ్రవేశించుట. ... |
| 28 | 66 | వ్యాసుఁడు భీమేశ్వరార్చనంబు సలుపుట. ... ... |
| 29 | 67 | వ్యాసు లీశ్వరు నుతించుట. ... ... ... |
| | | **చతుర్థాశ్వాసము.** |
| 30 | 77 | అగస్త్యుఁడు తీర్థమాహాత్మ్యంబుఁ జెప్పుట. ... ... |
| 31 | 78 | క్షీరసాగరమథనకము ప్రారంభము. ... ... |
| 32 | 81 | శివుఁడు హాలాహలము మ్రింగుట. ... ... |
| 33 | ,, | దేవతలీశ్వరుని స్తుతించుట. ... ... ... |
| 34 | 83 | శివుని యాజ్ఞను సురాసురులు విఘ్నేశునిఁబూజించి పాల్కడలితరియించి చంద్రాదులఁ బడయుట. ... ... |
| 35 | 85 | దేవాసురు లమృతమునకై పోరుటయు శ్రీమన్నారాయణుండు దేవారులవంచించుటయు. ... ... ... |
| 36 | ,, | నారదోక్తినసురు లీశ్వరునిఁబూజించి వరంబులువడసి లోకములబాధించుట. ... ... ... |
| 37 | 86 | బ్రహ్మవిష్ణ్వాదులు శివుని కడకేగి మొఱవెట్టుట. ... ... |
| 38 | 88 | ఈశ్వరుఁడు త్రిపురాసురుల నిర్జించుట. ... ... |
| 39 | 97 | తుల్యభాగయుత్పత్తి క్రమము. ... ... ... |
| 40 | 98 | శ్రీభీమనాథేశ్వరుఁడు దనకుఁ దాన ప్రతిష్ఠితుండగుట. ... |
| | | **పంచమాశ్వాసము.** |
| 41 | 101 | సూర్యుండు కైలాసమునకరిగి శివునిదక్షారామమునకుఁ దోడితెచ్చుట. |
| 42 | 104 | మహాదేవుఁడు ప్రమథగణసమేతుఁడై దక్షారామమునకుఁ బోవుట. ... |
| 43 | 105 | శివుఁడు దక్షారామంబుఁ బ్రవేశించుట. ... ... |
| 44 | 107 | శ్రీకంఠుఁడు దక్షారామ భీమేశుతోనైక్యతం బొరయుట. ... |
| 45 | 108 | లక్ష్మ్యాదులు శ్రీభీమేశుని స్తుతించుట. ... ... ... |
| 46 | 109 | దివస్పతి బృహస్పతిని దానములఁగూర్చి యడుగుట. ... |
| 47 | 110 | భూదానమహిమ. ... ... ... |

ఉ. శైలతనూజ తోడుగఁ బ్ర♦సాదగుణంబున మాటిమాటికిన్
మేలములాడుచున్ నిజస♦మీపమునన్ గుహమాతృభద్రకుం
డాలముఖప్రధానగణ♦నాథులుగొల్వఁగ భారతీశల
క్ష్మీలలనేశ్వరుల్ గదిసి♦చెప్పెడు విన్నప మాలకింపుచున్. 32

తే. భూమి దక్షిణపాథోధి♦పుణ్యసీమఁ, బ్రజలు చేసిన భాగ్యమై♦భవసమృద్ధి
శ్రీమహాదేవుకరుణాని♦రీక్షణంబు, గౌరిముఖరాజలక్ష్మియుఁ♦గానఁబడియె.

శా. సంతోషించిరి దక్షిణాపథజనుల్♦సాక్షాద్విరూపాక్షునిం
గాంతాసంయుతునందివాహు శశిరే♦ఖాజూటకోటీరు వే
దాంతాభ్యర్చితపాదపంకజుని ద♦క్షారామమధ్యంబునం
దంతన్ సంభృతసౌఖ్యుఁ గంటి మిదె క♦న్నారంగ నం చెంతయున్. 34

క. నాగేంద్రకర్ణకుండలు, నాగేంద్రత్వక్కటీరు♦నగరాజసుతా
సౌగంధ్యలలితదక్షిణ, భాగుం గనుగొంటి మిట్టి♦భాగ్యము గలదె. 35

గీ. అని సమస్తజనంబులు♦నభినుతింప, నల్లనల్లన వేంచేసె♦నంధకారి
దక్షవాటికఘంటాప♦థంబునందు, హరిశతానందశక్రాది♦సురులు గొలువ.

వ. ఇట్లు భీమేశ్వరసదనాంతరంబుం బ్రవేశించి. 37

తే. గారవించెను విధి శిరగి♦కంపమునను
నాదరించెఁ బ్రియోక్తుల♦నబ్జనాభు
మించు మందస్మితమున మ♦న్నించె శక్రు
హరుఁడు గరుణించె సురలఁ గ♦టాక్షదృష్టి. 38

చ. సకలదిశాముఖంబులుఁ బ్ర♦సన్నములయ్యెఁ బ్రదక్షిణార్చియై
యకలుషలీలఁ గైకొనియె♦హవ్యవహుండు హవిర్విభాగముం
బ్రకటితసౌఖ్యకారియయి♦పాయక వీచె సమీరణంబు త్రి్యం
బకుఁడట భీమనాయకుని♦మందిరమధ్యముఁ జొచ్చునత్తఱిన్. 39

సీ. గంగాజలాపూర్ణ♦గాంగేయమణికుంభ, హస్తాబ్జములఁ గొండ♦ అప్సరసలు
ఫలపుష్పకిసలయ♦ప్రచురపాత్రవిశేష, హస్తాబ్జములఁ గొండ♦అప్సరసలు
నిర్మలానేకమా♦ణిక్యనీరాజన, హస్తాబ్జములఁ గొండ♦అప్సరసలు
లాజాక్షతాదిక♦ల్యాణవస్తువ్రాత, హస్తాబ్జములఁ గొండ♦అప్సరసలు

